రాయలసీమ రైతాంగాన్ని నిలువునా మోసం చేయడమే

..మెయిన్‌లో

- నీటి వివాదాలను జటిలం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- నీటి వివాదాలను రాజకీయాలకు వాడుకుంటున్న పాలక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే ప్రజా ఉద్యమం రావాలి
- కడప రౌండ్ టేబుల్ సమావేశంలో ఆలోచనాపరుల వేదిక పిలుపు

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం, 27 అక్టోబర్ 2025 | 8 పేజీలు

ఆల్ అలెర్ట్

- ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదు
- మొంథా తుపాను పట్ల అనుక్షణం అప్రమత్తం కావాలి
- చిన్న ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించాలి
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి
- అధికారులకు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ అదితి సింగ్ ఆదేశాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

"మొంథా" తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని, భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా.. ప్రశాంతంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో "మొంథా"తుఫాన్ ప్రభావం కడప జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ.. పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు. ..మిగతా 2లో

- విశాలాంధ్ర-కడప కలెక్టరేట్

కల్తీ మద్యం కేసులో మరో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా ములకల చెరువులో కల్తీ మద్యం తయారు చేస్తున్న డంపును ఈనెల 3వ తేదీన ఎక్సైజ్, స్థానిక పోలీసులు సీజ్ చేసిన సంగతి తెలిసిందే. 1.75 కోట్లకు పైగా విలువ చేసే అక్రమ మద్యం తయారీ డంప్‌తో పాటూ పదిమందిని అరెస్టు చేశారు. అనంతరం ముఖ్య సూత్రధారి అద్దెపల్లి జనార్ధన్ తో పాటూ మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పదిమందిని మదనపల్లె సబ్ జైలుకు తరలించగా ఇటీవలే కోర్టు అనుమతితో రెండు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. తాజాగా మరో ఇద్దర్ని అరెస్ట్ చేసి మదనపల్లె సబ్ జైలుకు తరలించారు. వీరిలో ఏ15 బాలాజీ, ఏ20 సుదర్శన్ ఉన్నారు. వీరిద్దరూ తండ్రి కుమారులు కావడం విశేషం. తండ్రి బాలాజీ, కుమారుడు సుదర్శన్ లను బెంగళూరులో అరెస్టు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచి సబ్ జైలుకు తరలించారు. వీరిద్దరూ ఏ1 జనార్ధన్ రావుకు స్పిరిట్ సరఫరా చేసినట్టుగా రుజువు కావడంతో బాలాజీ, సుదర్శన్ లను అరెస్టు చూపారు.

కనుమరుగవుతున్న చిరుధాన్యాల పంటలు

విశాలాంధ్ర-వేంపల్లి: ఒకప్పుడు అపరూపంగా సాగు చేసిన చిరుధాన్యాల పంటలు కాలగమనంలో కనుమరుగయ్యాయి. వీటిని ప్రోత్సహించాలన్న ఆలోచన అధికారులకు లేదు. రైతులు మొగ్గు చూపలేదు. సంప్రదాయ పంటల విలువ-మరువరాని వారసత్వం. మన భారతదేశం పల్లెలలో పండే పంటలకు చరిత్ర వందల ఏళ్ల నాటి. కాలానుగుణంగా, తరం తరంగా సాగు పద్ధతులు మారుతున్నా, కొన్ని పంటలు మాత్రం మన సంస్కృతి, జీవన విధానంలో విడదీయరాని భాగంగా నిలిచాయి. ఇవే సంప్రదాయ పంటలు. గత శతాబ్దాలుగా రైతులు సాగుచేస్తూ వచ్చిన, స్థానిక వాతావరణం, మట్టి, నీటి లభ్యతకు అనుకూలంగా పెరిగే పంటలనే సంప్రదాయ పంటలు అంటారు. ఉదాహరణకు జొన్నలు, సజ్జలు, రాగులు, చెరకు, గోధుమలు, పప్పుధాన్యాలు, పసుపు, కంది వంటివి.

ఆరోగ్య పరిరక్షణ

జొన్న, రాగి, సజ్జ వంటి చిన్న ధాన్యాలు అధిక పోషక విలువలు కలిగి ఉంటాయి. మధుమేహం, ఊబకాయం వంటి సమస్యల నివారణకు ఉపకరిస్తాయి. తక్కువ నీటితో పెరిగే సామర్థ్యం ఉండటంతో, ఎండలు, వర్షాభావ పరిస్థితుల్లో కూడా మంచి దిగుబడిని ఇస్తాయి. ఉగాది బొబ్బట్లు, సంక్రాంతి అరిసెలు, దసరా సజ్జపిండి వంటి పిండి వంటలు సంప్రదాయ పంటలతోనే సిద్ధమవుతాయి. మార్కెట్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ, సంప్రదాయ ధాన్యాలకు డిమాండ్ పెరుగుతోంది. రైతులకు ఆదాయ వనరుగా మారుతున్నాయి.

పర్యావరణ పరిరక్షణ

రసాయన ఎరువులు, అధిక నీరు అవసరం లేకుండా పెరిగే వీటి వల్ల భూమి సారాన్ని కాపాడుకోవచ్చు. సాంకేతిక యుగంలో ఆధునిక పంటల వైపు పరుగులు పెడుతున్నా, సంప్రదాయ పంటల ప్రాముఖ్యత మరువరానిది. ఆరోగ్యానికి, పర్యావరణానికి, భవిష్యత్ తరాలకు అవి ఒక బంగారు విత్తనం. సంప్రదాయ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతు జీవనోపాధి బలపడటమే కాక, మన సంస్కృతి కూడా తరతరాలకు నిలిచి ఉంటుంది.

అడుగడుగునా అప్రమత్తం

విశాలాంధ్ర-కడప: తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ విశ్వనాథ్ తెలిపారు. ముంచుకొస్తున్న మొంథా తుపాన్ ప్రభావ పరిస్థితుల దృష్ట్యా ఎస్పీ ప్రజలకు పలు సూచనలిచ్చారు. లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, కావలసిన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది, విపత్కర పరిస్థితు లు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, అధి కారులు అన్ని ప్రాంతాల్లోనూ అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ఆ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ తుపాను వల్ల ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తతో అప్రమత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ వంటి ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాగులు, వంకలు, ప్రాజెక్టులు, చెరువులు తదితర ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. నిరంతరం పోలీసులు ప్రమాదకర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తున్నట్లు వివరించారు.

క్లుప్తంగా

మెగా కుంభకోణానికి పన్నాగం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్: భారత బీమా సంస్థకు చెందిన రూ.33వేల కోట్ల నిధులను అదాని కార్పొరేట్ కంపెనీలకు దారి మళ్లించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మధ్యతరగతి, పేద ప్రజలు తమ భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న సుమారు రూ.33వేల కోట్లను అదాని కార్పొరేట్ కంపెనీలకు ప్రధాని నరేంద్ర మోడీ దారి మళ్లించారని విమర్శించారు. మోడీ మెగా కుంభకోణానికి పాల్పడ్డాడని ధ్వజమెత్తారు. పర్యవసానంగా ప్రజల సొమ్మును దోపిడీ చేసిన ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రహీనుడయ్యారన్నారు. ప్రజల సొమ్మును దోపిడీ చేసిన మోడీని సమర్థిస్తారా లేదా వ్యతిరేకిస్తారా చంద్రబాబు తెల్పుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా దివ్యకుమార్ రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం: వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా మండలానికి చెందిన కొవ్వూరి దివ్య కుమార్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్రకార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ కొండ వాండ్లపల్లికు చెందిన విశ్రాంతి అధ్యాపకుడు ఈశ్వర్ రెడ్డి సోదరుని కుమారుడు కొవ్వూరి దివ్య కుమార్ రెడ్డికి వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంపై హర్ష చేశారు

పెన్నమ్మ ఉగ్రరూపం

విశాలాంధ్ర-సిద్దవటం: భారీ వర్షాల నేపథ్యం లో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పె న్నమ్మ ఉగ్రరూపం దాల్చింది పెన్నా నదిలో చే పల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశా రు. మండల ఎస్సై మహమ్మద్ రఫీ శుక్రవారం లోకాజ్వే వద్ద మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు పెన్నా నదిలోని వరద నీరు భారీగా చేరుతున్నాయని చేపల వేటకు వెళ్లే జాలర్లు పెన్నా నదిలో చేపల వేటకు వెళ్లద్దని హెచ్చరికలు జారీ చేశామని లోకాజ్వే, సమీపాన ఇరువైపులా పటిష్టమైన పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశామని హై లెవెల్ వంతెన వద్ద ఎవరు ఉండవద్దని తెలిపారు. లోతట్టు గ్రామాలైన జ్యోతి, వంతాటిపల్లి, ఆకుల వీధి, గాండ్లపాలెం, తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా విపత్తు సంభవిస్తే సమాచారం తెలపాలని ఆయన సూచించారు పెన్నా పరివాహ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెల పాలని వర్షాల కారణంగా గ్రామాల్లో ఉండే కుంటలు, చెరువుల వద్దకు ఎవరు వెళ్లవద్దని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించా లని మండల ప్రజలకు ఎస్సై మహమ్మద్ రఫీ సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఆల్ అలెర్ట్

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..
ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతావరణ హెచ్చరికలు కోసం ఎస్ఎంఎస్‌లను గమనిస్తూ ఉండండి. మీ భద్రత మరియు మనుగడ కోసం అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోండి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళండి. మీ పత్రాలు/సర్టిఫికెట్స్ విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ కంటైనర్లు/కవర్ లో ఉంచండి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు మరియు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచండి. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయం/షెల్టర్‌కు చేరుకోండి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఎప్పుడూ ఉండకండి. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయండి మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకండి.

కంట్రోల్ రూం వివరాలు..
అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్: 08562-246344
- ఆర్డీవో కార్యాలయం, కడప: 08562-295990
- ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు: 9502836762
- ఆర్డీవో కార్యాలయం, బద్వేలు:6301432849
- ఆర్డీవో కార్యాలయం, పులివెందుల: 8919134718

నిత్యపూజకోనలో జరిగే 'తొలి కార్తీక సోమవారం' వర్షాల కారణంగా వాయిదా

విశాలాంధ్ర-సిద్దవటం: భక్తులకు విజ్ఞప్తి, గత వారం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా నిత్య పూజ కూన కు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని రహదారిపై ఉన్నటు వంటి మట్టి కొట్టుకొని వెళ్లి పెద్ద పెద్ద రాళ్లు తేలి వాహనాలు పోవుటకు కూడా చాలా కష్టంగా ఉన్నది మరియు వంకల ద్వారా నీటి ప్రవాహం ఉన్నందున, తుఫాన్ కారణంగా ఈరోజు మరియు రెండు రోజులు అతి భారీ వర్షాలు ఉన్న పరిస్థితుల దృష్ట్యా భక్తుల ప్రాణ భద్రత దృష్ట్య రేపు నిత్య పూజ కోనలో జరుగు "తొలి కార్తిక సోమవారం" నకు సాధ్యమైనంత వరకు భక్తులు ఈ వారం నిత్య పూజ కోనకు రాకుండా వాయిదా వేసు కొనవలసినదిగా పత్రికా మూలకముగా భక్తులను కోరడమైనది, కావున భక్తులు ఈ విషయమును గమనించి సహకరించగలరని ఆలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మానవతా సేవలు విస్తృతంగా చేపట్టాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మానవత సేవలు విస్తృతంగా చేపట్టాలని కడప జిల్లా అధ్యక్షులు యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మానవత అధ్యక్షుడు తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నెల వారి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి రాయచోటి ఆత్మీయ సహకార చర్య వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు పక్కిర య్య, కన్వీనర్ శివయ్య, సెక్రటరీ వీర రామి రెడ్డి, రవిశంకర్, డైరెక్టర్ రమణ రావు, చైతన్య రెడ్డి, రామాంజనేయులు, శ్రీ రాములు, సాయిచరణ్ యాదవ్, శ్రీనివాసులు, గంగయ్య, విశ్వనాథ్, జయన్న, రెడ్డయ్య, వేణు పురు షోత్తం, ధనంజయ పాల్గొన్నారు.

రాజంపేటకు చేరుకున్న ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

అందిన వెంటనే ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టనున్నాయి.

విశాలాంధ్ర-రాజంపేట: మొంథా తుపాను కారణంగా నాలుగు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా రాజంపేటకు ఏపీ ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. రాజంపేటలోని కళ్యాణ మండపంలో వారికి బస ఏర్పాటు చేశారు. భారీ వరదల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారుల బృందం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. కంట్రోల్ రూమ్ ద్వారా సమాచారం

పీఆర్సిని నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పన్నెండవ పీఆర్సిని నియమించి వెంటనే 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలని,టీచర్లందరికీ టెట్ తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బి.కోడూరు మండలంలోని దంతెలపల్లె గ్రామ సమీపంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్టీయు పోరుమామిళ్ల రీజియన్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లకొకసారి పిఆర్సిని అమలు చేయాల్సిన ఆనవాయితీని ప్రభుత్వాలు గాలికి వదిలేసి, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కాలయాపన చేయడం ఫలితంగా ప్రతిసారి రెండు,మూడు సంవత్సరాల కాలాన్ని నోషనల్ రూపంలో నష్టపోవాల్సి వస్తుందన్నారు. 12వ పి.ఆర్.సి అమలు గడువు రెండున్నర సంవత్సరాలు ఆలస్యమైన కమిషన్ ఏర్పాటు పై గాని, ఐఆర్ ప్రకటనపై గాని ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు.వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించి 30 శాతం ఐ.ఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ బకాయిల చెల్లింపుల విషయంలో రూట్ మ్యాప్ ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులుగా మేము మానల జీతాల నుండి మినహాయించి మేము పొదుపు చేసుకున్న ఏపీజిఎల్ఐ,జెడ్పిపిఎఫ్ చెల్లింపుల కోసం నిధులు కేటాయించామనడం ఎంతవకు సబబన్నారు. సర్వీసులో ఉన్న టీచర్లు అందరూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పాస్ కావాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై దేశంలోని లక్షల మంది టీచర్లు గందరగోళ పరిస్థితిలో ఉంటే స్పందించాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం తగదన్నారు. టీచర్లు పిల్లలకు చదువు చెప్పాలా? లేక టెట్ కోసం చదువుకోవాలా! అర్థం కాని అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసి టీచర్లకు ఉపశమనం కలిగించాలన్నారు. లేనిపక్షంలో భారీ ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు. అదే విధంగా కేజీబీవీల యందు పనిచేస్తూ మంచి ఫలితాల కోసం విశేష కృషి చేస్తున్న ఎ.ఎస్.ఒ లు, సి.ఆర్.టిలు, పిజిటిలకు ఎంటిఎస్, ఈహెచ్ఎస్, కారుణ్య నియామకాలు వర్తింపజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 62 సంవత్సరాల పదవీవిరమణ వయసు,కారుణ్య నియామకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులు సురేష్ బాబు, రమణారెడ్డి, బాలగంగిరెడ్డి, రాష్ట్ర కమిటీకన్వీనర్లు చింతరెడ్డి రామచంద్రారెడ్డి,కుందా భాస్కర్, యు.సుబ్రహ్మణ్యం ,జి.శివారెడ్డి, సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్బాషా, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, సత్యనారాయణ, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి శ్రీనివాసులు, కలసపాడు, కాశినాయన, బికోడూరు, పోరుమామిళ్ల మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి, రవీంద్రబాబు, కుమార్ బాబు, పుల్లయ్య, ప్రసాద్, నారాయణ, బి.శ్రీనివాసులు, జయరామిరెడ్డి తదితర మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలికాలం.. ఆరోగ్యం భద్రం

విశాలాంధ్ర-సింహాద్రిపురం: చాలామందికి చలికాలం అంటే ఇష్టం ఉదయాన్నే పొగ మంచు చలి మంటలతో హాయిగానే గడిపేస్తుంటారు. ఈ కాలంలో ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తాయి రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చలికాలంలో రక్తప్రసరణ తగ్గి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు నడక, రన్నింగ్, వ్యాయామాలు, యోగా చేస్తుండాలి. ఉదయం, రాత్రి వేళలో కాచి చల్లార్చినీరు త్రాగాలి పండ్లు తినాలి. పిల్లలు, వృద్ధులు నిమోనియా బారిన పడకుండా దీనికి దూరంగా ఉండాలంటే చల్లని వాతావరణంలో ఎక్కువసేపు ఉండొద్దు పిల్లలను ముందే టీక వేయించాలి. సి విటమిన్ ఎక్కువగా ఉండే పండ్లు తినాలి చలి ఎక్కువగా ఉంటే బయటకు వెళ్లదు ముక్కు నోటికి రూమాల్ కట్టుకోవాలి, మంకీక్యాప్ ధరించాలి ఇది గుండె జబ్బులు అధిక రక్తపోటు మధుమేహం ఉన్నవారికి తప్పనిసరి ఎండ వచ్చాకే ఉదయం నడక ప్రారంభించాలి వ్యాయామం చేయాలి. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయాలి. అప్పుడే వండిన ఆహారం తీసుకోవాలి కూల్డ్రింకులు ఐస్ క్రీమ్‌లకు దూరంగా ఉండాలి శరీరం పొడి బారకుండా చూసుకోవాలి వాహనదారులు చేతులు బొజులు ధరించాలి ఏసీ గదిలో ఉండొద్దు. పిల్లలు చలి కోట్లు ధరించి పాఠశాలకు వెళ్లాలి.

అప్రమత్తంగా ఉండాలి..
చలికాలంలో జలుబు చర్మవ్యాధులు శ్వాసకోశ, నిమోనియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది జలుబుని నిర్లక్ష్యం చేస్తే నిమోనియాకూ దారి తీయొచ్చు లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి యాంటీబయాటిక్ మాత్రలు వేసుకోవడం మంచిది.
- డాక్టర్ స్రవంతి

CHANGE OF SURNAME
I, BOGABATHINA HEMALATHA, W/o, BOGABATHINA RAMANJANEYULU, resident of D.No. 12/311, Hanumappa Street, Kadapa, Y.S.R Dist., A.P. I swear that my daughter Bogabathina Anandini was born on 17-09-2011 at Bhavya nursing home Gandhi Road Proddatur. But at the time of delivery birth particulars were wrongly informed to the Bhavya nursing home Gandhi Road Proddatur authorities as mentioned below. Child Name B. ANANDINI (wrong). BOGABATHINA ANANDINI (Correct), Father Name B.RAMANJANEYULU (wrong), BOGABATHINA RAMANJANEYULU (correct). Mother Name B. HEMALATHA (wrong), BOGABATHINA HEMALATHA (correct).

పాస్ పోర్ట్ పోయినది
అన్నమయ్య(జిల్లా), పెనగలూరు మండలం, కడింవారిపల్లి, ముద్రపల్లి విలేజ్, డోర్‌నెంబర్ 19/21 లో నివాసం ఉన్నటువంటి కాటం సుబ్బరాయుడు S/Oకాటం పెద్దమల్లయ్య అయిన నేను కడింవారిపల్లి నుండి బెస్తపల్లి మీదుగా ఆర్టీసీ బస్సులో పెనగలూరు తహసీల్దార్ కార్యాలయం వద్దకు పనిమీద వెళుతుండగా మార్గమధ్యంలో నా పాస్ పోర్ట్ పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికిన నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ దొరకలేదు. నా పాస్‌పోర్ట్ నెంబర్: E3000693 ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్‌నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి. ఫోన్ నెంబర్:-9490996298

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సుండుపల్లి: ముంచుకొస్తున్న మొంథా తుపాను కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని కోరుతూ విస్తృతంగా సమాచార సాధనాలతో తుపాను హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లను వివరించారు. ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.

మద్యం వ్యాపారం చేసింది వైకాపానే

- టిడిపి ఇన్‌ఛార్జ్ భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: వైకాపా ప్రభుత్వం హయంలో నాసిరకం మద్యం తాగి 30వేల మంది పైగా చనిపోయారని జమ్ములమడుగు టిడిపి ఇన్‌ఛార్జ్ భూపేష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉదయం జమ్ములమడుగు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భూపేష్ మాట్లాడుతూ మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన జగన్ 2019-24 సంవత్సరాల మధ్య నూతన మద్యం పాలసీ పేరుతో ప్రభుత్వంతోనే మద్యం వ్యాపారం చేయించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్వచ్ఛమైన మద్యం అందించేందుకు సీసాపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్యూఆర్ కోడ్ సిస్టం ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చని ఒకవేళ నకిలీ మద్యం అని తేలితే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నాసిరక మద్యం పంపిణీ చేసి ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అలాంటి వాటికి తావు లేకుండా క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పిస్తోందన్నారు. నకిలీ మద్యం గురించి మాట్లాడే నైతికత వైసిపి వారికి లేదని గత ప్రభుత్వంలో నకిలీ మద్యంపై ఎందుకు అవగాహన కల్పించలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ముద్దనూరు టిడిపి అధ్యక్షులు శివరామిరెడ్డి, గొల్లపల్లి బాల హుస్సేన్ రెడ్డి, పాండు, సునీల్, జీకే గైబు తదితరులు పాల్గొన్నారు.

మంచి సేవలతోనే గుర్తింపు

విశాలాంధ్ర-సుండుపల్లె: మంచి సేవా కార్యక్రమాలు చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని, అలాంటి మార్గంలో మానవతా సంస్థ నడుచుకుంటోందని ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్, రవీంద్రనాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. నూతనంగా మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు పెద్దన్న పాత్ర పోషించి విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. మానవతా సంస్థ చేపడుతున్న మంచి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మానవతా టి.సుండుపల్లె నెలవారి సమావేశంలో ముఖ్య అతిథులుగా విజయవాడ దూరదర్శన్ న్యూస్ ఎడిటర్ ధర్మానాయక్, యర్రప్ప రెడ్డి ఆదినారాయణరెడ్డి జలాశయం ఏఈఈ నాగేంద్రనాయక్‌లు హాజరయ్యారు. అలాగే నూతన మెగాడీఎస్సీలో సుండుపల్లె మండలం నుండి 16 మంది ఎంపికైనవారిని మానవతా సంస్థ ద్వారా మెమెంటోలతో సెలవుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మానవతా మండల కన్వీనర్ కృష్ణమరాజు, వైస్ చైర్మన్ నాగేశ్వర, అధ్యక్షులు లక్ష్మయ్య నాయుడు, కార్యదర్శి అమ్మనాయక్, ట్రెజరర్ నరసింహ, జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ రవీంద్రనాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, శంకర్‌నాయక్, గణపతి, ఆరిపుల్లా, మణికంఠపాల్గొన్నారు.

'దళితులకు న్యాయం చేయండి'

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్రంలోని ఎస్సీలకు న్యాయం చేసేలా ప్రత్యేక చొరవ చూపాలని అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భవనాసి శివప్రసాద్, లోకేష్ కోరారు. ఆదివారం కడప నగరానికి వచ్చేసిన ఎస్సీ కమిషన్ సెక్రటరీ చినరాముడును ఆ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ కొంతమంది అగ్రవర్ణాలు దళితుల భూములను కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా బలపడుతున్న దళితులపై మళ్ళీ ఉక్కుపాదం మోపేలా అగ్రవర్ణాల ప్రయత్నిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రీ సుధాకర్, అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శివనాయక్, న్యాయవాది భవనాశి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వర్షంతో దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-నందలూరు: జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ, రాజంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శివశంకర్ తో కలిసి మండలంలో వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను ఆదివారం పరిశీలించడం జరిగినది. నందలూరు గ్రామంలో కె.గణపతి సాగు చేసి దెబ్బతి న్న జగిత్యాల, చిట్టి ముత్యాల రకాలను పరిశీలించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ మాట్లాడుతూ నిన్నటి రోజున కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చినటువంటి ఆదేశాలను, సూచనలను మరొకసారి కిందిస్థాయి సిబ్బంది తెలియజేయడం జరిగింది అని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే మూడు, నాలుగు రోజులు వ్యవసాయ శాఖ సిబ్బంది వారి హెడ్ క్వార్టర్లలో ఉండి రైతులకి అందుబాటులో ఉండాలని, పంట నష్ట వివరాలను పక్కాగా సేకరించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పంట కోసిన రైతులు వరికుప్పలమీద ఐదు శాతం ఉప్పు ద్రావణంను పిచికారి చేయాలని తెలియజేశారు. కోతకు రెడీగా ఉన్న పంటను వారం రోజులు పాటు వాయిదా వేసుకోవాలని చెప్పారు. ఒకవేళ పంట పొలంలో నీరు నిలబడి ఉంటే ప్రత్యేక కాలువల ద్వారా నీటిని బయటికి పంపాలని తెలిపారు. కిందపడిన వరి కుప్పలను స్టాకింగ్ విధానం ద్వారా కట్టలు కట్టుకోవాలని తెలిపారు. వర్షాలు ఆగిన తర్వాత పంట మీద హెక్సాకానిజోల్ అనే మందులు పిచికారి చేసి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లికార్జున, వ్యవసాయ శాఖ సిబ్బంది శిల్ప, భరత్ కుమార్,రైతులు పాల్గొనడం జరిగింది.

గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవా: సిపిఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: వెలిగల్లు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు రెడ్డివారిపల్లి, చింతకుంటపల్లి, అప్పకొండయ్యగారిపల్లి రైతులతో కలిసి ఆదివారం వెలిగల్లు ప్రధాన కెనాలను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు డిఈతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలలోని అన్ని చెరువులకు నీళ్లు నింపాలని, తద్వారా తాగునీటి సమస్యతో పాటు రైతాంగానికి సంబంధించి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అన్ని చెరువులకు నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకొని నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నందలూరు: జిల్లాలో ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినది, కావున మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండవలసిందిగా ఎంపీడీవో కేఈవీఎం ప్రసాద్, తాసిల్దార్ అమరేశ్వరీలు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజలు చెరువులు, వాగులు, నదులు, నీటిమడుగుల వద్దకు వెళ్లరాదని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉండాలని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు వెంటనే సమీపంలోని తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, పోలీస్ శాఖ, విపత్తు నిర్వహణ శాఖను సంప్రదించవలసిందిగా ప్రజలకు తెలియజేశారు.

ఆటో బాబు కాదు - అందరి బాబు

- ఆయన సేవలు మరువలేనివి - మానవతా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు: ఎక్కడ ఏ అనాథ శవం కనిపించిన ఎవరు దగ్గరికి వెళ్లకపోయినా ఆయన మాత్రం అక్కడకు వెళ్లి అంత్యక్రియలు నిర్వహిస్తాడు అతడే ఆటో బాబు అని, ఆయన సేవలు మరువలేనివని సేవా సంస్థ మండల అధ్యక్షుడు లేవాకు వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రతి నెల జరిగే కార్యవర్గ సమావేశంలో భాగంగా కొండపేటలోని రామాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సెంట్రల్ కమిటీ చైర్మన్ రామాంజుల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పెద్దలపై గౌరవం, ప్రేమ అనురాగాలు, వినయ విధేయతలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని, మనిషికి మనిషికి సహాయం చేసే రోజులు లేకుండా పోయాయన్నారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం పోయి సెల్ఫీలు తీసుకునే రోజులు వచ్చాయన్నారు. ఇటువంటి రోజుల్లో మనిషికి మానవత్వాన్ని తెలిపి, సాయం చేసేందుకు పుట్టిన సంస్థ నే మానవతా సంస్థ అన్నారు. ఆపదలో ఉన్నవారికి ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల వ్యాప్తంగా పంచాయతీలలో స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాలు అందరికీ అందించడమే ముఖ్య ఉద్దేశమని, ప్రతి ఇంట మానవతా అనే నినాదంతో ముందుకు వెళుతున్నామన్నారు. సంస్థ చేస్తున్న సేవలను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ మాజీ అధ్యక్షులు జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఆవుల బసిరెడ్డి ఎంపిటీసీ నాగిరెడ్డి, సర్పంచ్ చంద్రయాదవ్, సి సుబ్బారెడ్డి, మన్నె మోహన్ రెడ్డి, ఆరవేటి శ్రీనివాస రాజు, నీలం శ్రీనివాసులు రెడ్డి, ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి, సదాశివరెడ్డి, కార్తీక్ రెడ్డి, టిఎన్ చంద్రారెడ్డి, శాస్త్రి, కృష్ణారెడ్డి, మానవతా కుటుంబ సభ్యులు మరియు కొండపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

ధర్మ నాయక్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర-సుండుపల్లె: విజయవాడ దూరదర్శన్ కేంద్రంలో న్యూస్ ఎడిటర్‌గా ధర్మ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన అన్నమయ్య జిల్లా, సుండుపల్లె, స్వగ్రామం కుప్పగుట్టపల్లెలో గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు కలిసి ఘనసత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వనాథ్ నాయక్, బాలునాయక్, వెంకటరమణ నాయక్, రామునాయక్, కృష్ణనాయక్, రమణనాయక్, శ్రీనునాయక్, సంజీవ్ నాయక్, వీరంజి నాయక్ పాల్గొన్నారు.

మొరవను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మొంథా తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే భారీ వర్షాల కారణంగా నిండి ఉన్న చెరువులను కుంటలను మొరవలను పరిశీలించి మొంథా తుఫాన్ వల్ల ప్రమాదం జరగకుండా తాహసిల్దార్ మెహబూబ్ చాంద్ ఆదేశాల మేరకు మండల గ్రామ రెవెన్యూ అధికారి పెద్ద బసయ్య, వీ.ఆర్.ఏ రామచంద్రులు ఆదివారం అప్పన్నకుంట మొరవను పరిశీలించారు. తుపాన్ దృష్ట్యా వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా సర్వోన్నత అధికారి ఆదేశాల మేరకు స్థానిక నివాసులను అప్రమత్తం చేశారు. అలాగే మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను, కుంటలను అధికారులు పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

రాయితీ విత్తనాలు మంజూరు

విశాలాంధ్ర-లింగాల: మండలానికి 1100 క్వింటాళ్ల సబ్సిడీ బుడ్డశనగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వీటిని 25శాతం సబ్సిడీతో రైతులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్క క్వింటాల్ విత్తన ధర రూ.7800 కాగా, అందులో రూ.1950 సబ్సిడీ పోగా రూ.5850 మాత్రమే చెల్లించాలని వివరించారు.

గంగాధర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మానవతా సేవా సంస్థ కీలక ప్రతినిధి, వ్యాపారవేత్త కల్లూరు గంగాధర్ రెడ్డికి ఆదివారం ఆ సంస్థచే ఘన సన్మానం లభించింది. స్థానిక గౌతమ్ హైస్కూల్ ప్రాంగణంలో సంస్థ సమావేశం జరిగింది. విశిష్ట అతిథిగా రామచంద్ర రెడ్డి హాజరై సమస్త పక్షాన ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాలపై సంస్థ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. రూ.8లక్షలు విలువ చేసే వైకుంఠ రథాన్ని సమకూర్చిన గంగాధర్ రెడ్డికి, ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు డాక్టరేట్ సొంతం చేసుకున్న దీపారెడ్డిని అభినందించి దుశ్శాలువులతో ఘనంగా సత్కరించారు. స్థానిక న్యూ కాలనీకి చెందిన డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న రామాంజనేయులుకు సంస్థ మండల శాఖ పక్షాన రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల శాఖ చైర్మన్ రఘురామిరెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, ఇతర క్రియాశీలక సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

యజ్ఞంలా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఆదివారం యజ్ఞంలా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణం నందు సుజాత థియేటర్, జాబ్లీ బస్టాప్, ప్రశాంత్ నగర్, నగరి గుట్ట, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రాంతాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించినట్లు వైసిపి నాయకులు తెలిపారు. ప్రైవేటీకరణ వలన ప్రజలకు కలిగే నష్టాలను వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు వివరించారు. మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, రంగాపురం మధు, భాస్కర్ రెడ్డి, జశ్వంత రెడ్డి, మహి, అరుణమ్మ, రఫీ బ్యాటరీ ప్రసాద్ , కౌన్సిలర్ లు మల్లికార్జున, ఎస్టీ నాయకులు అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై 59 కేసుల నమోదు

విశాలాంధ్ర-రాయచోటి: రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో గత రెండు రోజు లుగా కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడిందని, ఈ సందర్భంగా మొత్తం 59కేసులు నమోదు చేసి సుమారు రూ.1,54,100 జరిమానా విధించబడిందని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నమోదైన కేసుల వివరాలు, అగ్ని మాపక పరికరం లేకపోవడం, ప్రథమ చికిత్స పెట్టె లేకపోవడం, ప్రయాణికుల జాబితా నిర్వహించకపోవడం, అధిక చార్జీలు వసూలు చేయడం, ఎక్కువ వెలుతురుతో లైట్లు ఉపయోగించడం, అనుమతి పత్రం (పర్మిట్) లేకపోవడం మొదలైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉల్లంఘనలు అరికట్టేందుకు మరికొన్ని రోజులు డ్రైవ్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

500క్వింటాళ్ల విత్తన శనగలు మంజూరు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలానికి 500క్వింటాళ్ల విత్తనశనగలు మంజూరైనట్లు ఏవో చెన్నారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రబీలో బుడ్డశనగ సాగు చేసుకునే రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల నుంచి విత్తన శనగలను పొందవచ్చున్నారు. 25శాతం రాయితీపై విత్తనశనగలను అందజేస్తామన్నారు. ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలానికి 500 క్వింటాళ్ల శనగలు మంజూరు అయినట్లు తెలిపారు. సెనగ సాగు చేసే రైతులు రైతు సేవ కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు. సబ్సిడీ ద్వారా శనగలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేసి రబీలో పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-సిద్దవటం: జాతీయ వైద్యుల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 26వ తేదీన కడప జిల్లా, సిద్ధవటం సమీపంలోని ఎస్. రాజంపేట గ్రామంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు సామాన్య ఆరోగ్య పరీక్షలు, వివిధ వ్యాధుల చికిత్స, అవసరమైన కేసులను రిఫర్ చేయడం వంటి సేవలు అందించబడినవి. అదనంగా, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, నోటి పరిశుభ్రత, పళ్ల సంరక్షణ, కాలానుగుణ జ్వరాల అవగాహన, అలాగే దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ గురించి గ్రామస్థులకు తెలియజేయబడింది. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య అవగాహన, వ్యాధుల ముందస్తు గుర్తింపునకు ఈ శిబిరం ముఖ్య మైన పాత్ర పోషించింది. ఈ ఉచిత వైద్యఆ రోగ్య శిబిరంలో డాక్టర్ ప్రభంజన్, వైద్య విద్యార్థులు నిహారిక, సుభాష్, సాకేత్, విజయ్, కుసుమ, డింపుల్, లోకేశ్వరి, ఆర్‌ఎస్ఎస్ జిల్లా పర్యావరణ ప్రముఖ డాక్టర్ ముక్కర వెంకటసుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంధాలయ మాజీ చైర్మన్ రమణారెడ్డికి ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల: జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డిని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రమణారెడ్డి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుటపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి,, జమ్మలమడుగు చిన్నా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల చుట్టూ నీరు - ఇబ్బందుల్లో ప్రజలు

- పరిశీలించిన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డి మల్లె మేజర్ గ్రామపంచాయతీ భారత్ గ్యాస్ సమీపంలోని గణపతి నగర్, విద్యానగర్‌లో ఈ మధ్య కురిసిన వర్షాలకు ఇళ్ల చుట్టూ నీరు చేరి ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలిసిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సంఘటనా స్థలికి చేరుకొని సమస్యను రాజంపేట సబ్ కలెక్టర్ భావన దృష్టికి తీసుకువెళ్లారు. సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ సురేష్, నీరు ఉన్న ప్రాంతానికి చేరుకొని తొలగించే ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈ సమస్యపై ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అందుకు ఎంపీ నిధులను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. బాధిత ప్రజలు మాట్లాడుతూ కాలువల ఆక్రమణల వల్లే భారీ వర్షాలు పడిన ప్రతిసారి తాము నీటి వలన పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మాకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏపీ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంత రాయుడు, సంఘం గౌరవ అధ్యక్షులు చల్లా వెంకట నారాయణ, చిన్నఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, జిల్లా అధ్యక్షులు గుజ్జు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, గంగినాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్లా సునీల్ కుమార్, విజన్‌నాయుడు, చిట్టిబాబు, రాములు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని రాణితోపు ఎదురుగా ఉన్న శుభం కళ్యాణ మండపం నందు ఆదివారం ఏపీ పట్రా సంక్షేమ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల జనాభా కలిగి ఉన్నాం అని,తమ కులస్థులు వివిధ వృత్తుల్లో జీవిస్తున్నారు అని,గతం లో తమ కులస్థులు ఓసి జాబితా లో ఉండే వారు అని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమ కులస్థుల ను గుర్తించి బిసి – ఏ జాబితాలో చేర్చడం జరిగింది అని, దాని ద్వారా చాలామంది ఉన్నత చదువులు చదవడం జరిగింది అన్నారు. పట్రా కులస్థులకు వైసిపి ప్రభుత్వ హయాంలో అగ్రతాంబూలం ఇచ్చారన్నారు. తమకులస్తులకి చట్ట సభల్లో అవకాశం కల్పించాలని వారు రాజకీయ పార్టీలను కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో,జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, కొండ నారాయణ,లోకేష్, గోసుల గంగులయ్య, సంధ్యాల గొడ్డవెలు గుల రవీంద్ర, నరసింహ, గౌరవ అధ్యక్షులు విజయన్ నాయుడు, సాయి రామ్, కడప జిల్లా అధ్యక్షులు గంగినాయుడు,బ్రహ్మ నాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన బాబు, రామ కృష్ణ,తలుపుల రవీంద్ర రెడ్డి, లోకేష్, రామమోహన్, శరత్, సాగర్, జినగల చంద్ర, పాపయ్య, వెంకటరమణ, రాజయ్య, సుధాకర, సుబ్బా నాయుడు, ప్రవీణ్, దామోదర నాయుడు, మునిస్వామి, రాజేంద్ర నాయుడు, రామాంజనేయులు బృందావనం, పోతినెని రాము, సుబ్బు, నాగేశ్వర్ రావు రాష్ట్ర నాయకులు నాయకులు పాల్గొన్నారు.

మానవత విలువలను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పులివెందుల: నేటి సమాజంలో మానవతా విలువలు నానాటికి క్షీణిస్తున్నాయని వీటిని పునరుద్ధరించరించేందుకు మానవతా సంస్థ కృషి చేయాలని విశ్రాంతి తహసిల్దార్ రామిరెడ్డి కోరారు. పులివెందుల పట్టణ పరిధిలోని గీతా మందిరంలో ఆదివారం మానవతా సంస్థ డైరెక్టర్ శంభు రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవతా విలువలను చైతన్యవంతం చేసేందుకు మానవతా సంస్థ ఒక వేదిక అన్నారు. అలాగే సభ్యత్వ నమోదును పెన్సిల్పెం దిగా మానవతా సంస్థ కొండారెడ్డిని ఆయన కోరారు. సమావేశంలో పులివెందులకు చెందిన చిన్నయ్య ఓ ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ప్రస్తుతం డయాలసిస్ చికిత్స పొందుతున్న విషయాన్ని ఆయన కుమార్తె మానవతా సంస్థ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన మానవతా సంస్థ తక్షణ సాయంగా రూ.7400లు ఆర్థిక సాయం అందించారు. సమావేశానికి హాజరైన సభ్యులకు సంస్థ చైర్మన్ దేవి రెడ్డి కొండారెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. సమావేశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కొండారెడ్డి అభినందనలు తెలిపారు

మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పులివెందుల: మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు పులివెందులలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా 15వార్డు ఎర్రగుడిపల్లిలో మునిసిపల్ చైర్మన్ వర ప్రసాద్ ,కౌన్సిలర్ పురుషోత్తం ,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. వరప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది .తదనంతరం ప్రజలు అందరూ సంతకాలు చేయడం జరిగింది. సంతకాల సేకరణ ప్రజలలో ఒక ఉద్యమం లాగా తీసుకువెళ్లి మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ ను ఆపేందుకు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రకాష్, సుమిత్ర, సుధాకర్, సురేష్, రాజా, కార్తీక్, వంశీ, వినోద్, ఓబులేసు, నరసింహులు, అంజలి , దేవి, వెంకటస్వామి మొదలగు వారు పాల్గొన్నారు

భారీ వర్షాల ప్రభావం వల్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-సిద్దవటం: భారీ వర్షాల కారణంగా సిద్దవటం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ తెలిపారు. ఆయన ఆదివారం మూలపల్లె గ్రామంలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ సోమ మంగళవారం భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెన్నా పరివాహ ప్రాంతలైన పల్లె ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా విపత్తు జరిగితే టిడిపి కార్యకర్తలు సహాయ కార్యక్రమంలో పాల్గొనాలని వాగులు వంకలు వద్ద జాగ్రత్త వహించాలన్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన బోర్డ్ డైరెక్టర్‌కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నందలూరు: బీసీ సంఘ నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్త పెనగలూరు(ట్రాన్స్పోర్టర్) శ్రీనివాసులు సతీమణి పెనగలూరు హేమావతి శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఎంపికై ఆదివారం శ్రీ కాళహస్తి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ప్రమాణ స్వీకారానికి నందలూరు కు చెందిన ప్రముఖ నాయకులు హాజరై పూలమాల, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,అరవ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో రాజభవనాన్ని తలపించే రైతు ఇంటి వైభవం

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రధాన వీధిలో అడుగుపెట్టిన వారిని ఆకట్టు కునే ఆ రెండు అంతస్తుల మేడ రాజభవనంలా అలంక రించి, చరిత్ర సాక్షిగా నిలి చిన భవనంలా కనువిందు చేస్తుంది. చూసినవారందరూ "ఇది ఏదో రాజు ల కాలపు భవనం కాబోలు" అనుకుంటారు. కానీ ఆశ్చర్యమేమిటంటే, ఇది ఓ రైతు కలల సౌధం. లింగాల తొలి సర్పంచ్ అలవలపాటి పెద్ద మున్నయ్య గారి ఓబులరెడ్డి 1946లో ఈ భవనాన్ని నిర్మించారు. ఇందుకోసం ఆయన చెన్నై నుండి ప్రత్యేకంగా కలపను రైలుబోగీలో కొండాపురం వరకు తెప్పించి, అక్కడి నుంచి ఎద్దుల బండ్లపై లింగాలకు రప్పించారు. రాజమహలంలా కనిపించే ఈ మేడ పై అంతస్తులో నాలుగు గదులు, కింది అంతస్తులో రెండు గదులు, విడిదిగది ఉన్నాయి. అప్పటి కాలపు ఆ మేడ వైభవాన్ని ఇప్పటి ముసలివాళ్లు జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఉంటారు. గ్రామానికి చెందిన ఒక ముసలవ్వ చెబుతూ అప్పట్లో మా పేదవారందరం కూలి నాలి చేసుకొని బ్రతికేటోలం మాకు అన్ని అప్పుడు కొట్టాలేఉండేడి టివి వాన కాలం వచ్చిందంటే ఆ కొట్టా లలోకి నీళ్లన్నీ వచ్చేటివి అప్పుడు మేమందరం ఆ మేడలోని వసారాలోకి వెళ్ళి అక్కడే ఆశ్రయం పొందేవాళ్లము. వానాకాలం అంత మాకు ఆ మేడలోని వసారాయే ఆశ్రయం కల్పించేది. కరువు కాలం వచ్చిందంటే గ్రామంలోని ప్రతి పేద కుంబానికి ధాన్యాన్ని పంచేవారు. ఓబులరెడ్డి ఆయన కుటుంబం అని గత కాలపు జ్ఞాపకాలను పంచుకుంది. కులమత భేదం లేకుండా ప్రతి పేద కుటుంబం ఆ మేడలో ఆశ్రయం పొందినదే. దానిని నిర్మించి 79 సంవత్సరాలు గడిచినా, ఈ మేడ ఇప్పటికీ చెక్కుచెదరలేదు.

ప్రజల డబ్బులతో రిషికొండ ప్యాలెస్‌ను నిర్మించిన జగన్

విశాలాలాంధ్ర- రాయచోటి రూరల్ : మెడికల్ కాలేజీలను జగన్మోహన్ రెడ్డి కేవలం పునాది స్థాయిలోనే వదిలేసి రాష్ట్రమంతట వైసిపి నాయకులు దొంగ నాటకాలు ఆడుతున్నారని ప్రజ లను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తే వైసీపీ నాయకులకు ఎందుకింత బాధ పేద విద్యార్థులకు అదనంగా 110 సీట్లు వస్తాయని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివరెడ్డి శివారెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

విశాలాంధ్ర- మైల వరం : మండల పరిది లోని కర్మల వారి పల్లి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన జరిగింది. మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి కథనం ప్రకారం గ్రామంలో ఉన్న మారెడ్డి లక్ష్మీదేవి 56సం. ఉదయం ఆదివారం ఉదయం బట్టలు ఉతికి ఇంటి ఆవరణంలో ఆరేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైరు పై బట్టలు పడడంతో ప్రమాదవశాత్తు షాక్ గురై గట్టిగా అరవడంతో ఇంట్లోనే ఉన్నా ఆమె భర్త మాధవరెడ్డి భార్యను రక్షించే క్రమంలో తను కూడా విద్యుత్ శాఖ గురయ్యాడని వెంటనే స్థానికులు మాధవరెడ్డిని జమ్మల పట్టణంలోని ఆసుపత్రికి తరలించగా లక్ష్మదేవి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని విలేకరులకు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత ఎన్‌టీఆర్

విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా, గల్లా మాధవి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి జగన్మాత ఈశ్వరీదేవి ఆశీస్సులతో బ్రహ్మ సాగర్ వెళ్లే సమీపంలో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం నూతనంగా బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సినీ నటుడు రాజకీయ మహానేత స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహాన్ని కమ్మ వారి సత్రం వద్ద ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి మైదుకూరు శాసనసభ్యులు, పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలిసి గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గల్లా మాధవి ఎన్టీఆర్,విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఈశ్వరి దేవి ఆశీస్సులతో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం కార్యనివాకులు చైరెడ్డి పేరయ్య అన్నదాన కమిటీ అధ్యక్షులు, అంజయ్య కార్యదర్శి రమణయ్య కలిసి స్వర్గీయ ఎన్టి రామారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు ఎంతో అభినందనీయమన్నారు.

ఈ బ్రహ్మంగారి మట్టానికి బ్రహ్మ సాగర్ రూపకర్త సాగరపు సాధన చేసిన నేతగా మండలాలకు ఏర్పాటుచేసిన నాయకుడు ఎన్టీ రామారావును ఆయన బ్రహ్మంగారి జీవిత చరిత్ర చిత్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ మండలం కరువు మండలంగా ఉన్నదాన్ని ప్రాజెక్టులు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు కిలో బియ్యాన్ని రెండు రూపాయలు అందించే వస్త్రాలు అందించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి, శాసనసభ్యులుగా పుట్టా ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. 100 నుండి 150 కోట్ల వరకు నిధులు మఠాన్ని అభివృద్ధి చేసేందుకు తీసుకువచ్చేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. శాసన సభ్యురాలు గల్లా మాధవి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు వివిధ రూపాలలో కనిపించేవాడని 1983 తెలుగుదేశం పార్టీ స్థాపించి అప్పటినుండి తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ పార్టీగా నిలిచిపోయిందని అలాంటి స్వర్గీయ నందమూరి తారక రావు విగ్రహానికి ఆవిష్కరణ రావడం ఎంతో పుణ్యం చేసుకున్నట్టుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మవారి సత్రం కమిటీ సభ్యులు టీడీపీ నాయకులు మిల్లు శ్రీనివాసులు, దాసరి బాబు, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముడమాల పోలి రెడ్డి, టీడీపీ యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, పూజ శివ యాదవ్, సర్పంచులు, చిలమల నారాయణ యాదవ్, వేమిరెడ్డి, ముని రెడ్డి, కార్యకర్తలు అన్నదాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు నిర్మించారు..కాలువలు మరిచారు

విశాలాంధ్ర-కొండాపురం: గాలేరు-నగరి సుజల ప్రవంతి ద్వారా లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో కృష్ణా జలాలు రాయలసీమ కు తీసుకురావాలని కమ్యూనిస్ట్ యోధుడు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి ఎన్నో పోరాటాలు చేశాడని అయన చేసిన ఫలితంగా గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, కృష్ణా జలాలు గండికోట ప్రాజెక్ట్ కు చేరడం జరిగింది. ప్రాజెక్ట్ సందర్శనలో భాగంగా ఆలోచన పరుల వేదిక ఆధ్వర్యంలో టి. లక్ష్మీనారాయణ, అక్కినేని. భవానీ ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి. సుబ్బారెడ్డిల బృందం గండికోట ప్రాజెక్ట్ ను పరిశీలించారు. అనంతరం కొండాపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ లు నిర్మాణం చేసి నీరు పూర్తి స్థాయిలో నీరు నిల్వ చేసినప్పటికి కాలువల నిర్మాణం చేయకపోవడంతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని వివరించారు. ఇప్పటికే ప్రాజెక్ట్ కోసం సుమారు 7500 కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికి కాలువలు త్రవ్వక పోవడంతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఇక్కడికి ప్రజలు త్యాగం చేసి సర్వస్వం కోల్పోయినప్పటికీ అక్కడ రైతులకు న్యాయం జరగలేదు, ఇక్కడ నిర్వాసితులకు కూడా ప్రభుత్వాలు న్యాయం చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించి కాలువల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, ప్రసాద్, ఖాదర్ బాష, రంజిత్, దినకర్ పాల్గొన్నారు.

బి.ధర్మ నాయక్ (ఐ.ఐ.ఎస్) కు స్వగ్రామంలో ఘన సత్కారం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : నిజామాబాద్ కేంద్ర, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఫీల్డ్ ఆఫీసులో కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తించిన బి. ధర్మ నాయక్ (ఐఐఎస్ (గ్రూప్ బి) తాజాగా బదిలీపై విజయవాడ దూరదర్శన్ కేంద్రంలో న్యూస్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం కుప్పగుట్టపల్లె (టి సుండుపల్లె మండలం)లో గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు కలిసి ఘన సత్కారం నిర్వహించారు.తన అన్న బి. విశ్వనాథ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ సత్కార కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాలు నాయక్, వెంకట రమణ నాయక్, రాము నాయక్, కృష్ణ నాయక్, రమణనాయక్, అలాగే కుటుంబ సభ్యులు శ్రీను నాయక్, సంజీవ్ నాయక్, వీరంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయు నూతన శాఖ ఎన్నిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ నూతన అధ్యక్షులు ఎ. జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యస్. అబ్దుల్ హుసేన్,ఆర్థిక కార్యదర్శులుగా కె. బాల చెన్నయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పోరుమామిళ్ల మండల జిల్లా కౌన్సిలర్ కె.పుల్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బి. కోడూరు మండలంలోని దంతలపల్లె సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపం నందు జరిగిన రీజనల్ సర్వసభ్య సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా వి. జనార్ధన్ శెట్టి, సి. వి. బి. వి. సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులుగా ఐ. రామకృష్ణారెడ్డి, యమ్. సి. గురయ్య, మహిళా కమిటీ కన్వీనర్స్ గా యస్. సదా లక్ష్మీదేవి ఎస్ గౌసినిషా, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్ సుహాసిని జిల్లా కౌన్సిలర్లు గా ఓ. చంద్రహాసరెడ్డి, నారాయణరెడ్డి. రఘురామిరెడ్డి రమణయ్య జి. శ్రీనివాసులు ఆర్.గురయ్య ,బి.బాషశ్రీ సి. వెంకట్ రెడ్డి, యస్. జాఫర్ తదితరులను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజనం, ఆయాలు, వాచ్మెన్ల జీతాలు పెంచాలి

రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ చాంద్ భాష డిమాండ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఏఐటియుసి సునీల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు చాంద్ భాష, బుచ్చిబాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పేరయ్య లు మాట్లాడుతూ స్కూల్‌లలో పనిచేసే వాచ్మెన్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులపై కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా కక్షపూరితమైన చర్యలుగా కార్మికుల తొలగించాలని సిగ్గుచేటు అన్నారు.అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా పనికి తగిన వేతనం ఇవ్వాలని కనీసం 11,500 ఒక కార్మికునికి అందజేసి వారి కుటుంబం పోషణ జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు అన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి కుటుంబాలు పోషించలేని స్థితి నుండి పనిచేసిన కార్మికులు ఈరోజు నిర్దాక్షణంగా మీరు చేసినన్ని రోజులు చాలు మా ప్రభుత్వం వచ్చింది మీరు సాలించుకోండి అని కొంతమంది రాజకీయ నాయకులు మాట్లాడిన మాటలు సరైన పద్ధతి కాదని వారన్నారు. ఈ విధంగా కార్మికులను మనోభావాలపై దెబ్బతిని సావాలో బతకాలో అన్న రీతిలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం సెంటర్ కిచెన్ పేరుతో కార్మికుల ను తొలగించి వేరే వారిని పొందుపరచాలని, ఈ సెంట్రల్ కిచెన్ వలన విద్యార్థుల అవస్థలు పడకుండా నాణ్యమైన భోజనం వండించే వేడి వేడి గా ఉండే భోజన కార్మికులను కొనసాగించాలని లేనిపక్షంలో వారు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వాచ్మెన్ల సంఘం మండల అధ్యక్షుడు నరసయ్య శ్రీను, దొరబాబు, అరుణ్ అధిక సంఖ్యలో స్కూల్ ఆయాలు వాచ్మెన్ లో పాల్గొన్నారు.

ఇంజక్షన్ వికటించి..వివాహిత మహిళ మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మల్లెపల్లె పంచాయతీలో ఉన్న చెంచయ్యగారిపల్లెకు చెందిన వివాహిత బాలగాని రమాదేవి, మహిళ అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామ ఆర్.ఎం.పి డాక్టర్ వద్దకు వెళ్లడంతో ఆయన వైద్య పరీక్షలు చేసి ఒక్క ఇంజక్షన్ వేయడంతో అవివాహిత ఇంజక్షన్ వికటించి మహిళ మృతి చెందినట్లుగా ఇచ్చిన స్థానికులు సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు అక్కడికి చేరుకొని అప్పటికే ఆర్ఎంపీ డాక్టర్ క్లినిక్ తాళాలు వేసి సమాచారం రావడంతో గ్రామస్తులతో కలిసి అదే గ్రామానికి చెందిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి అక్కడికి చేరుకొని మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి వారిని ఆందోళన నిర్వహించడంతో స్థానిక పోలీసులు అక్కడకు చేరుకొని వివరాలను సేకరించారు.జిల్లా మెడికల్ అధికారులు ఆదివారం స్థానికుడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులతో కలిసి మెడికల్ డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్ వారి సిబ్బంది అక్కడికి చేరుకొని గ్రామస్తులతో సమాచారాన్ని సేకరించారు. అనంతరం ఆర్.ఎం.పి క్లినిక్‌ను సీజ్ చేసినట్లు వారుపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంచెయ్యగారి పల్లె గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన బాలగాని రమాదేవి అనే మహిళ అనారోగ్యంతో అదే గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ ఆర్ఎంపి వైద్యుని వద్దకు వెళ్లడంతో తాను వైద్య పరీక్షలు చేసి ఇంజక్షన్ వేయడంతో వికటించింది.ఈ మేరకు అందులో భాగంగానే వైద్య క్లినిక్ ను సీజ్ చేసి జరిగిందని అతనిపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు అయినట్లు సమాచారం తెలిసింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పోలీస్ అధికారులు మృతురాలు బంధువులుగ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధించుకుందాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అంబేద్కర్ ఆశయాలను సాధించుకుందాం మాల ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేద్దామని రాష్ట్ర మాల ఉద్యోగుల గెజిటెడ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జే విజయ ఆనందం రామ కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో మాల గెజిటెడ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం నాయకులు బి నాగరాజ్ మరియు అనిల్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు జయానంద్, రామకృష్ణ లు హాజరయ్యి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను సాధించుకొని మాల సామాజిక అభివృద్ధి కోసం మాల ఉద్యోగుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం మనము నిరంతరం పనిచేయాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన మార్గాలను బోధించు పోరాడు సమీకరించు ఆయుధాలుగా చేసుకొని ప్రతి మాల పల్లెకు పోయి చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం కడప జిల్లా మాల గెజిటెడ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం కడప జిల్లా కమిటీని ఎన్నుకున్నారు కడప జిల్లా ప్రెసిడెంట్గా మర్రిపాటి నాగరాజు మరియు హానర్ బల్ ప్రెసిడెంట్గా యు రమేష్ మరియు సెక్రెటరీగా అనిల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కుళాయి బాబు, సూర్య ప్రకాష్ రావు వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ గా ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్, మహిళా విభాగం సెకరేటరీగా సుచిత్ర, ఈసీ మెంబర్ గా ఆరోగ్య రూత్ మేరీ, లెనిన్ ప్రసాద్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, వివిధ విభాగాలకు సంబంధించి ప్రజా సంఘాలకు సంబంధించిన వ్యక్తులు మధ్య కృష్ణయ్య రమేష్ కుమార్ స్వతంత్ర బాబు ప్రకాష్ దేవదత్తం జయరాజ్ సుధాకర్ నరేష్ కవిత రవిబాబు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో 2వ రోజు భాగ్యనగర్ కాలనిలో విద్యార్ధిని, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అలాగే కళాశాల ప్రెసిడెంటు జి.సుదర్శన రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి వుందని, వృక్షాలను మనము రక్షిస్తే అవి మానవ మనుగడను రక్షిస్తాయని తెలిపారు. అలాగే ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ వి.రామలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె.నాగరాజ, ఎస్.వి. యాసిన్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ సలహాదారునిగా కుంచం

విశాలాంధ్ర-పొద్దుటూరు: రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ సలహాదారునిగా కుంచం వెంకట సుబ్బారెడ్డిని నియమించినట్లు ఆ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కుంచం వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో అన్ని రెడ్డి సంఘాలను సమన్వయంతో, రెడ్ల సమస్యలను పరిష్కారం దిశగా నిస్వార్థముగా పనిచేస్తానని కుంచం పేర్కొన్నారు.

బెల్ట్ షాప్‌లో మద్యం కొనుగోలు చేశాడు" అనే కథనం అసత్యం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ప్రాథమిక విచారణలో, సంబంధిత వ్యక్తి పెద్దబేకూర్ గ్రామం లో ఉన్న లైసెన్సుదారుడైన "రేణుక ఎల్లమ్మ వైన్స్" అనే రిటైల్ షాప్‌లోనే మద్యం కొనుగోలు చేసినట్లు స్పష్టమైంది.సీసీ కెమెరా దృశ్యాలు చూపిస్తున్నట్లు, ఆ వ్యక్తి సాయంత్రం 7:00 గంటలకు ఒకసారి, 8:25 గంటలకు మరోసారి అదే షాపులో కొనుగోలు చేసిన రికార్డు ఉంది. ఆ మద్యం దుకాణం జాతీయ రహదారి నుండి 240 మీటర్ల దూరంలోనే ఉంది ఇది సుప్రీం కోర్టు ఆదేశాలు,మద్యం నియంత్రణ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉంది.

నూతన వైద్యాధికారిగాడాక్టర్ లక్ష్మీ ప్రసాద్ నియామకం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి నూతన వైద్యాధికారి (సూపరింటెండెంట్) గా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి తన వంతు కృషిని అంకితం చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.హాస్పిటల్ సిబ్బంది అందరూ కలిసి సహకరిస్తే అత్యుత్తమ వైద్య కేంద్రంగా ఈ ఆసుపత్రిని తీర్చిదిద్దుతానని తెలిపారు. సిబ్బంది అందరూ ఆయనను అభినందిస్తూ ప్రజా ఆరోగ్య సేవలో మరింత మెరుగుదలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి కార్పెంటర్ లకు సహకారం అందిస్తానని, కార్పెంటర్ లు అందరూ ఐక్యతగా ఉండాలని, ఐక్యత ఉంటే ఏదైనా సాధించగలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండపాణి సంస్థల అధినేత దండపాణి కుమార్, కట్టమీది రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్ష

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్‌లో విద్యార్థులకు, అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్షను యూనివర్సిటీలో నిర్వహించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. 4 రోజుల పాటు నిర్వహించిన ఈ పరీక్ష లు యూనివర్సిటీ ప్రాంగణం లో నిర్వహించారని, ఈ ఆన్లైన్ పరీక్షకు 5,981 మంది నమోదు చేసుకోగా 5,704 మంది హాజరు అయినట్లు, 277 మంది గైర్హాజరు అయినట్లు ఆయన అన్నారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను యెన్.పీ.టి.ఈ.ఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

వృద్ధ దంపతుల దారుణ హత్య

విశాలాంధ్ర-మైలవరం : జమ్మలమడుగు మండలం మొరగుడి సమీపంలో వృద్ధ జంట హత్య పట్టణంలో ఆదివారం ఉదయంకలకలం రేపింది. జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్రావు కథనం ప్రకారం నాగప్ప 60 సం ఓబులమ్మ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు మరోవైపు ఓబులమ్మ అంగీకారంతో పెద్దక్క 53 సం.తో సుమారు 30 ఏళ్లుగా నాగప్ప సహజీవనం చేస్తున్నాడు. వీరు తాడిపత్రి రహదారిలో పెద్ద పసువుల మోటులో ఇటుకల బట్టి నడుపుతు తాడిపత్రి రహదారిలోని ఇటుకలు బట్టి వద్ద నివాసం ఉంటున్నారు.శనివారం రాత్రి నాగప్ప, పెద్దక్క తాడపత్రి రహదారిలోని ఇటుకల బట్టీలు నిదిరిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రోకలి బండతో వారిద్దరు తలలు పగలగొట్టి హత మార్చారని తెలిపారు.తలుపు పగలగొట్టి గదిలో వున్నా బీరువాలోని వస్తువులు చల్ల చదురుగా గా పడి ఉన్నాయని పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా దంపతులను హతమార్చిన ప్రదేశంలో కారంపొడి మరియు ధనియాల పొడిని చల్లినట్లు గుర్తించామని నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి అన్నారు. ఈ హత్యలు డబ్బు కోసమా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి విలేకరులకు తెలిపారు.

ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలోని అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో దాదాపు ఆరు మందికి పైగా ఆర్ఎంపీ డాక్టర్లు ఉన్నారని అదేవిధంగా మండల వ్యాప్తంగా మల్లేపల్లి సోమిరెడ్డిపల్లి, గుండాపురం, పెద్దరాజుపల్లి, నందిపల్లి ప్రధాన రహదారుల వద్ద హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని పేద ప్రజలే టార్గెట్ గా చేసుకొని వచ్చిరాని ప్రాక్టీస్‌తో ప్రజలకు చికిత్స అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. ఆర్ఎంపీ డాక్టర్లే ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరిగా బ్రహ్మం గారి మఠంలో చలామణి అవుతున్నారన్నారు. మల్లెపల్లిలో ఇద్దరూ గుండాపురంలో ఒకరు పెద్దిరాజుపల్లెలో ఒకరు నందిపల్లెలో ఇద్దరు ఇలా ప్రతి గ్రామంలో ఆర్ఎంపి క్లినిక్లు ఓపెన్ చేసి వచ్చి రాని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు గాలిలో కలుపుతున్నారన్నారు. తప్పనిసరిగా ఆర్ఎంపీ డాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి హాస్పిటలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నరసింహారెడ్డి మృతికి మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర - అట్లూరు : కొం డ్రెడ్డి నరసిం హారెడ్డి (75) మృతి పట్ల అట్లూ రు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నివాళి అర్పించారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి నరసింహారెడ్డి శనివారం కడప ప్రైవేట్ వైద్యశాలను చికిత్స పొందుతూ గుండెపోటు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతదేహాన్ని మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కొండూరు గ్రామంలో జ్యోతి నాగయ్య భార్య మరణించిన విషయం తెలుసుకొని కొండూరు గ్రామం ఎస్టి కాలనీ లోని మృతురాల ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి అనంతరం వారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అమర్నాథ్ రెడ్డి వెంకట సీనియర్ పాత్రికేయులు కుడమల చిన్నపరెడ్డి, బ్ర్రి.రాజా యాదవ్, పాలకొండు రాజగోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బోవిల్ల రామ కృష్ణారెడ్డి, రోశయ్య గారి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు శనగ విత్తనాల పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర - సింహాద్రిపురం : మండలంలోని రైతులకు సోమవారం నుండి శనగ విత్తనాలు పంపిణీ రిజిస్ట్రేషన్ పక్రియ ప్రారంభం అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వి రామాంజులురెడ్డి తెలిపారు. మాట్లాడుతూ మండలానికి 2900ల క్వింటాళ్లు శనగ విత్తనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. క్వింటా ధర రూ.7800 కాగా రాయితీ రూ. 1950 పోను రైతు వాటా 5850 చొప్పున నగదును చెల్లించాలన్నారు. మండలంలోని రైతు సేవ కేంద్రాలు కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతు విత్తనం సాగు చేసేటప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు.

వైసీపీ అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియామకం

విశాలాంధ్ర-సిద్దవటం : వైసీపీ అధిష్టానం అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియమిస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. మండలకేంద్రమైన సిద్దవటం గ్రామ పంచాయతీకి చెందిన కోటపాటి పెంచలయ్యను అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేషనల్ లెవల్ అబాకస్ నందు సత్తాచాటిన నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బెంగుళూరులో నిర్వహించిన నేషనల్ లెవల్ క్యూబాటిక్ అబాకస్ పరీక్షల్లో కడపనగరంలోని నాగార్జున స్కూల్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని కరస్పాండెంట్ శివ తులసమ్మ తెలిపారు. ఈ పోటీలలో ద్వితీయ బహుమతులు : తబితా శ్రేష్ఠ (5వ తరగతి), వై. మోక్షజ్ఞ (4వ తరగతి) తృతీయ బహుమతులు వి. భారతి (5వ తరగతి) చతుర్థ బహుమతులు పి. రేయాన్ ఖాన్ (6వ తరగతి), యమ్. మోక్షితారెడ్డి (5వ తరగతి), పి. సోహిత్ (3వ తరగతి), లక్ష్మీ కాన్వీరెడ్డి (3వ తరగతి), మరియు నాలుగు మెరిట్ బహుమతులు: కె. శ్రీనిధి (5వ తరగతి), పి. నూర్మహమ్మద్ (4వ తరగతి), పి. శివసాహితీప్రియ (4వ తరగతి), యమ్. నివేదిత (2వ తరగతి)లు బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ కె. శివతులసమ్మ, డైరెక్టర్ కె. శివప్రసాద్ రెడ్డి, హెడ్మాస్టర్ సి. క్రిష్ణారెడ్డి, హెడమిసెస్ సుశీల దేవి, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

28న జరిగే ధర్నాను జయప్రదం చేయండి :ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని ఈనెల 28న మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి అధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదిరాజు గంగాధర్ పిలుపునిచ్చారు. ఆదివారం కోడూరులో ఎపి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాండు రంగయ్య అధ్యక్షతన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో దురదృష్టవశాత్తు ప్రమాదాల భారిన పడి మరణించిన వారికి,మరి కొంతమంది అంగవైకల్యానికి గురైన కార్మికుల కుటుంబాలకు చట్టపరంగా రావాల్సిన పరిహారం అందించడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు భాస్కర్, నరసింహులు, హరి,చిన్న తదితరులు కరపత్రాలు విడుదల చేసిన వారిలో ఉన్నారు.

వైభవంగా మానసా దేవి విగ్రహ ప్రతిష్ట :భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి

విశాలాంధ్ర-సిద్దవటం : కడప చెన్నై జాతీయ రహదారి కనుమలో పల్లి గ్రామంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మానసా దేవి ఆలయంలో ఆదివారం మానసా దేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారి మఠం, తోట్లపల్లి అచలానంద ఆశ్ర మం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి వలు విశిష్టమైన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి విరజానంద స్వామి మాట్లాడుతూ శాంతి స్వరూపిణి మానసా దేవి అమ్మవారిని పూజిస్తే అనుగ్రహం తప్పక లభిస్తుందన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య మాట్లాడుతూ కార్తీక మాసాలలో అమ్మవారిని ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య, నిత్య పూజేశ్వర ఆలయ ఇంచార్జ్ ఈవో శ్రీధర్ పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కార్యకర్తలు పనిచేయాలి

– మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం ఎన్నికల పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-సంబేపల్లె: వైసిపి అధికారం లేనప్పుడు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు బలంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు ఆర్.రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం శెట్టిపల్లి మాజీ జడ్పిటిసి ఉపేంద్ర రెడ్డి స్వగృహంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలకు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ధైర్యంగా ఎదుర్కొని కష్టపడి పనిచేసే వారికే పదవులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయకుండా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అందజేసి ప్రజా వ్యతిరేకతను రాష్ట్ర గవర్నర్ కు తెలియజేస్తామన్నారు. వైసిపి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరి హృదయాల్లో చోటు సంపాదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రాయచోటి: మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీలను టీడీపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని భావించడంతో అందుకు నిరసనగా వైసీపి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో ఆదివారం అన్నమయ్య జిల్లా వైసీపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ ప్రజాభిప్రాయం కొరకు కోటి సంతకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ సీఎంనారా చంద్రబాబు పాలన కొనసాగించడం సమంజసం కాదని వ్యాపారి అన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష,అసద్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, రియాజ్ రెహమాన్, సలీం, సంజీవ, యానం రవీంద్ర యాదవ్, సుగవాసి శ్యామ్ కుమార్, జావిద్ హుస్సేన్, పట్టణ బీసీ సెల్ కార్యదర్శి మస్తాన్, వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వంద శాతం ఈ కేవైసీ పూర్తి చేస్తాం

విశాలాంధ్ర-సంబేపల్లె: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద శాతం ఈ కేవైసీ పూర్తి చేస్తామని ఉపాధి హామీ ఎపిఓ రెడ్డి జవహర్ తెలిపారు. మండల వ్యాప్తంగా జాబు కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. మండలంలో 9147 జాబ్ కార్డులు ఉన్నాయని, 14,752 మంది వర్కర్లు ఉన్నట్లు తెలియజేశారు. ఇందులో 11095 మంది శ్రామికులకు ఈ కేవైసీ పూర్తి చేసి మండలంలో 75.26 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు నివాసాలు గ్రామాల్లో లేకపోయినా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. చేసుకోని వారికి ఉపాధి పనులు కల్పించడం కష్టమని తెలియజేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

విశాలాంధ్ర- మదనపల్లె : మైదాన ప్రాంత గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, గిరిజను లకు రాజకీయ రిజర్వేషన్ ఇచ్చి అసెంబ్లీలో ప్రాతినిథ్యం కల్పిం చాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. మదనపల్లె మునిసిపల్ టౌన్ హల్ లో ఆదివారం నిర్వహించిన గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు అవుతున్నా నేటికీ లక్షల మంది గిరిజనులకు కూడు, గూడు, నీడ లేక పరితపిస్తున్నారన్నారు. గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయల నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. 2026లో 175 నుంచి 225 కు పెరగనున్న నియోజకవర్గాలలో మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జఅనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో విశ్వనాథ్ నాయక్, మునీంద్ర నాయక్, మూడే ప్రసాద నాయక్, లక్ష్మ నాయక్, చిన్న రాయుడు, మునిస్వామి, నరసింహ నాయక్, మంగు నాయక్, సురేంద్ర నాయక్ హనుమంతు నాయక్, భాస్కర్ నాయక్, ఎరుకుల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా డి.శ్రీనివాసులు (శీను) నియామకం

విశాలాంధ్ర- పీలేరు : అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం, గండబోయినపల్లి కి చెందిన డి. శ్రీనివాసులు (శీను) నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లి వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.డి. శ్రీనివాసులు ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి కి సన్నిహిత అనుచరుడిగా ఉన్నారు. ఆయన గతంలో పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఆ బాధ్యతలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలను సమర్థంగా అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేసిన అనుభవం ఆయనకు ఉంది. ప్రజలతో నిరంతర అనుసంధానం కలిగి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విషయంలో విశేషంగా సేవలందించారు.తన కొత్త బాధ్యతలపై స్పందించిన శ్రీనివాసులు మాట్లాడుతూ "వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించిన పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ పదవిని నాకు అందించడంలో సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కి, అలాగే ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, వైఎస్ఆర్సీపీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను," అని తెలిపారు.శ్రీనివాసులు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా చేరేలా కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను, నాయకత్వం చూపిన మార్గదర్శకత్వాన్ని ప్రజలకు చేరవేసే దిశగా తాను మరింత చురుకుగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ఈ నెల 31వ తేదీన ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా అంతటా ఏఐటీయూసీ జెండా ఎగురవేసి, సభలు సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు . ఆదివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ 105ఏళ్ల క్రితం దేశంలో ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం, బానిస వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘం, దేశంలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం, నాలుగు లేబర్ పాలసీలకు వ్యతిరేకంగా నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా 12 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, వివిధ రాష్ట్రాలలో ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా సమితి సభ్యులు దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర,చిన్నప్ప భువనేశ్వరి, కృష్ణవేణి, ఉమ,రెడ్డప్ప, యశోద తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉర్దూ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న నాదిర్షావలి

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లెకు చెందిన ఉర్దూ ఉపాధ్యాయుడు టి.అబ్దుల్ నాదిర్షావలి జాతీయ ఉర్దూ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు.ఉర్దూ క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృత్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వంద మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మదనపల్లె నుండి అబ్దుల్ నాదిర్షావలి ఈ అవార్డుకు ఎంపికయ్యారు.ఆదివారం డిల్లీలోని గాలిబ్ అకాడమీలో జరిగిన 'ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు' పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన చౌదరి వాసిల్ అలీ గుర్జర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు.ఈ అవార్డుతో పాటు అత్యుత్తమ సేవలు అందించినందుకు బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జాతీయ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అబ్దుల్ నాదిర్షావలికి పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

పౌర సరఫరాల శాఖ మంత్రిని జనసేన పీలేరు ఇంచార్జ్ దినేష్

విశాలాంధ్ర- పీలేరు: శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా ఎన్నికైన జనసేన నాయకులు కొట్టేసాయి ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. అందులో భాగంగా పీలేరు నియోజవర్గం నుండి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బెజవాడ దినేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు కలప రవి, గోళ్ళ కిషోర్ నాయుడు మంత్రిని ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి గౌరవప్రదంగా కలిశారు. ఆయన సాను కూలంగా స్పందించి నియోజవర్గంలో పార్టీ బలోపేతం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు కార్యకర్తలు కలిసి జనసేన పార్టీను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఆరోగ్య సేవలకు అందుబాటులో ఉండండి-డా.చంద్రశేఖర్

విశాలాంధ్ర-పీలేరు: కురిసే భారీ వర్షాల దృశ్య ప్రజారోగ్య పరి రక్షణలో భాగంగా ముందస్తు అంటువ్యాధులు నియంత్రణ చర్యలు చేపట్టాలని క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా గర్భిణిస్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు,బిపి,డయాబెటిక్ వ్యాధిగ్ర స్తులు బారివర్షాల వేళా ఇంట్లోనే ఉండాలన్నారు. వైద్య శిభిరాలు నిర్వహిస్తూ,సురక్షిత నీరు,తాజా ఆహారం,చేతులు శుభ్రత, దోమకాటునుండి తమను తాము రక్షించుకుంటు,వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత విధిగా పాటించేలాగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సిబ్బందికి డా:చంద్రశేఖర్ సూచించారు.గర్భిణీ సేవల్లో భాగంగా ప్రసవకాలం సమీపిస్తున్న వారిని ఆసుపత్రి కాన్పుకు చేరువ చేయాలని, నిత్యం గర్భిణీలని విజిట్ చేస్తూ వారి ఆరోగ్య స్థితిపై ప్రత్యేక నిఘా ఉంచాలని డాక్టర్ సిబ్బందికి సూచించారు.

కంట్రోల్ రూమ్‌లో ఉద్యోగులకు విధులు కేటాయింపు

విశాలాంధ్ర-సంబేపల్లె: జిల్లాలో తుఫాన్ పరిస్థితుల కారణంగా సంబేపల్లె కంట్రోల్ రూమ్ లో 24 గంటలు అందుబాటులో ఉండేలా ఉద్యోగులకు విధులు కేటాయించినట్లు తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. 25వ నుంచి 29వ తేదీ వరకు తుఫాను సహాయక చర్యల్లో భాగంగా వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్లు తో పాటు ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండేలా విధులను ఒకొకరోజు కొంతమందికి కేటాయించినట్లు తెలియజేశారు. వరదల వల్ల వర్షాలు వల్ల ఏదైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ చేసి వెంటనే సహాయక చర్యలు పొందవచ్చునని తెలియజేశారు.

రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లె: రానున్న రెండు రోజులు 27, 28 తేదీలలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ, వీఆర్వోలతో పాటు పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 27, 28 తేదీలలో విపత్తు నిర్వహణ శాఖ జారీచేసిన ఉత్తర్వులు మేరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని, తుఫాను చెలరేగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు.క్లిష్ట పరిస్థితులలో, ప్రాణపాయ స్థితి ఏర్పడిన వారు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు 08571-231181 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని, తద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి :ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచన

విశాలాంధ్ర-మదనపల్లె : అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసి విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే షాజహాన్ బాష దిశా నిర్దేశం చేశారు.డీఎస్సీ - 2025లో మదనపల్లె నియోజకవర్గం నుండి దాదాపు 150 మంది ఉపాధ్యాయులుగా ఉత్తీర్ణులు కాగా వారందరిని ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి ఆహ్వానించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా పెద్దఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రపతి నుంచి ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత స్థానాలకు చేరుకునేవారిని సైతం తయారు చేసే ఉత్కృష్ట స్థానం ఉపాధ్యాయులదేనన్నారు. చదువు మనిషి గమనాన్ని మార్చగలదని, చదువుకు ధనిక, పేద తేడా లేదని గురువు స్థానానికి వెలకట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారిపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-కడప: కర్నూలు-తిరుపతి జాతీయ రహదారిపై ఎస్ఐ జయరాముడు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కొరడా ఝులిపించారు. ట్రాఫిక్ సిబ్బంది డ్రంకెన్ డ్రైవ్‌పై తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్న పలువురిపై కేసులు నమోదు చేశారు.

చెరువు మొరవ తొలగింపు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని అప్పన్నకుంట గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిండిపోయింది. మొంథా తుపాన్ దూసుకొస్తున్న కారణంతో ముందస్తు చర్యల్లో భాగంగా అప్పన్నకుంట మొరవను జెసిబి సహాయంతో తహసీల్దార్ మెహబూబ్‌చాంద్ తోపాటు ఇరిగేషన్ అధికారి నాగేంద్ర నాయక్ రెవిన్యూ అధికారులు వీఆర్వో పెద్ద బసయ్య వీఆర్ఏ రామచంద్ర స్థానికులతో కలిసి మరవను అడుగు లోతుగా తీసి నీటిని వదిలారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-మైలవరం: వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ తుపాను ప్రభావంతో వర్షం అధికంగా ఉంటుందని కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇటీవల కాలంలో గత ఐదు రోజులుగా వర్షం కురుస్తుందని ప్రజలువిద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లకుండా, రైతులు పొలాల్లో ఉన్న స్టార్టర్లను చేతులతో తాకకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి: రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని బద్వేల్ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారీ ఈదురు గాలులు, వర్షాల రాబోతుందన్న హెచ్చరికల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ తగినన్ని ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

పురుషసింహ సంకర రూపమే పురుష మృగం



విశాలాంధ్ర-మైదుకూరు: వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై, శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ స్తంభంపై పురుష మృగం(పురుషుని తల సింహం లేదా పులి శరీరభాగంతో కలగలిసి ఏర్పడిన రూపం) కుడ్య శిల్పం బహుచిత్రంగా ఉందని ఆదివారం రచయిత, చరిత్ర కారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టును యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

- ఎంపిజె డిమాండ్

విశాలాంధ్ర-రాజంపేట: గత వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని స్థానిక ఎం.పీ.జే (మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్) రాజంపేట అధ్యక్షులు పి.మోసిన్ ఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నందు ఎంపీజే కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట ప్రాంతంలో వర్షాల వలన వచ్చిన నీరంతా వృధాగా పోతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రాజంపేట ప్రాంతానికి త్రాగు, సాగునీరు అందించాలని పాలకులను కోరారు. ప్రాజెక్టు నిర్మాణం కొరకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు పోరాటం చేయాలని కోరారు. రాజంపేట అన్ని రకాలుగా నష్టపోయిందని, వెనకబడిపోయిందని.. అందుకోసం ప్రజలు చైతన్యవంతులై పోరాటాలు చేసి రాజంపేటను అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం సమాజానికి సేవ చేస్తున్న హైదర్ జువెలర్స్ అధినేత షేక్ హైదర్ సుభాన్‌ను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజంపేట మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ బాషా, ఎస్.జి ఈనాయ తుల్లా, షేక్ నిసార్ ,ఎస్.ఎండీ కరీం, సిద్దిక్ ,ఇలియాస్, షాహిద్, హైదర్ సుభాన్, ముజఫర్ అహ్మద్, మద్యాం గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బైకు రైడర్స్‌కు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు బైకు రైడర్స్‌కు ఆదివారం పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. షేక్ దర్బార్, ఆదిల్‌తో పాటు మరికొంత మంది పులివెందుల-గండిక్షేత్రం రోడ్డులో బైకుపై విన్యాసాలు చేశారు. మంచేదో చెడేదో తెలియకుండా వీరు బైకుపై విన్యాసాలు చేస్తూ ఆ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. వీరి ఆగడాలకు అక్కడి ప్రజలు ఆందోళనకు గురయ్యారు. వీరందరినీ స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. బైకు రైడింగ్‌లో నిబంధనలు పాటించేలా వారికి అవగాహన కల్పించామని పోలీసులు తెలిపారు. వారిపై కేసు కూడా నమోదు చేసినట్లు వారు వెల్లడించారు.

శివుడికే తెలీకుండా శివలింగం మాయం


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ-వార్డు సచివాలయ శాఖ
APGSWS AP 13289411
POSSESSION CERTIFICATE
GSWS

- తాహసిల్దార్ కార్యాలయంలో గోల్మాల్
- అక్రమంగా తహసిల్దార్ లాగిన్‌తో పొజిషన్ సర్టిఫికెట్లు జారీ

విశాలాంధ్ర-సుండుపల్లె: శివుడికే తెలియకుండా గుడిలో శివలింగం మాయం అన్నట్లు సుండుపల్లె తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అనుమతులు లేకుండా ఆ కార్యాలయంలో పనిచేసే ఓ వ్యక్తి కుమారు 20 కి పైగా పొజిషన్ సర్టిఫికెట్ ఇండ్ల పట్టాలు జారీ చేసినట్లు సమాచారం.తాహసీల్దార్ డిజిటల్ కీ ని వినియోగించి అక్రమంగా పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల వ్యాప్తంగా పొజిషన్లు జారీ చేయడం వెనుక తహసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది హస్తముందా అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విలువైన స్థలాలు (గ్రామకంఠాలు, గుట్టల్లో సైతం పొజిషన్ సర్టిఫికెట్లు జారీ అయినట్లు తెలుస్తోంది.ఈ విషయంపై తాహసిల్దార్ మెహబూబ్ చాంద్ ను వివరణ కోరగా ఈ విషయంపై ఉన్నతాధికారులు సబ్ కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీన్ని ఆధారంగా చేసుకుని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు సైతం చేశారని అన్నారు. నాకు తెలియకుండా అక్రమంగా ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్లను రద్దు చేయడంతో పాటు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా జ్యోతి సాయి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజంపేట పట్టణంలోని పద్మ ప్రియ కల్యాణ మండపంలో ఆదివారం అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కడప జిల్లా నాయకులు మాట్లాడుతూ చిన్న వయస్సులో నూతన అధ్యక్షుడిగా జ్యోతి సాయి కుమార్ ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని అభినందించారు. ఏదైనా మార్పు రావాలంటే యువకులు ముందుకు వచ్చి ఐకమత్యంగా కలిసి పని చేస్తేనే విజయం చేకూరుతుందని అన్నారు. అప్పుడే సమాజంలో మార్పు మొదలవుతుందని ఆకాంక్షించారు. అలాగే ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షుడు జ్యోతి సాయికుమార్, ఉప అధ్యక్షులు సంద్యాల చిన్న, కోశాధికారి పుత్త నవారిపల్లె సుబ్రమణ్యం, కార్యదర్శిగా సుబ్బు, సంయుక్త కార్యదర్శి గుండ్లూరు సురేంద్ర, సభ్యులు సునీల్, రమేష్, నరేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఫోటోగ్రఫీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యూనియన్ పెద్దలను కమిటీ సభ్యులు శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించారు. యూనియన్ నాయకులు శ్రీనివాసుల రాజు,మయూరి శ్రీను, నాగేంద్ర, నిసార్, రఘు వర్మ, దుర్గ రాయల్, రమణ, ల్యాబ్ రమణ జిల్లా వ్యాప్తంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులను తక్షణం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఖాజీపేట: భారీగా కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులను ప్రభుత్వ తక్షణం ఆదుకోవాలని వైసిపి మండల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సుంకేసుల గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పత్తి పంటను ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గి రెడ్డి మురళి మోహన్ రెడ్డి, రైతువిభాగం అధ్యక్షులు సుబ్బారెడ్డి పరిశీలించారు. దాదాపు 2వేల ఎకరాలలో పత్తి పంటనురైతులు సాగుచేసినారని వర్షానికి మొత్తం పైరులో నీరు నిలుస్తూ మరల సేద్యం చేసుకునే దానికి లేకుండా పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట నాయకులు చెన్నాకేశవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సాంబశివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిన్నఓబుల రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

యంత్రాంగం.. అప్రమత్తం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మొంథా తుపాన్ ప్రభావంతో 26 నుండి 29తేదీ వరకు భారీ నుంచి అత్యంత వేగంతో గాలులు, భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికార యంత్రాంగం ప్రమత్తమైయ్యారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశామని స్థానికులు కూడ సహకరించాలని తహశీల్దార్ అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు. తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దార్ మానస, ఆర్ఐ లక్ష్మీదేవి, విఆర్ఓ శృజని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ లతో తెలుగుదేశంపార్టీ నాయకులు పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, మారెళ్ల రామకృష్ణ, సుమంత్ కుమార్, కొప్పరపు అరవింద్ తదితరులు కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

విశాలాంధ్ర-ఖాజీపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆదివారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఏటూరు గ్రామం వద్ద పరిశీలించారు. పొలాలను సందర్శించి, నష్టపోయిన రైతులతో మాట్లాడారు. జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారి చంద్ర నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి, దెబ్బతిన్న పంట పొలాలకు సంబంధించి నష్ట పరిహారం త్వరగతిన అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగఅర్చన, ఖాజీపేట అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు గుర్రంపాటి హరినాథ్ రెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు చంద్ర ఓబుల రెడ్డి, దాసరి శ్రీనివాసులు, సంద్యాల సుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

సగిలేరులో కాలు జారీ వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర-అట్లూరు: ముత్తుకూరు గ్రామంలో ఆదివారం వృద్ధ మహిళ చనిపోవడంతో అంతిమయాత్రకు డప్పు వాయించేందుకు పిలిపించగా కార్యక్రమం అనంతరం కాళ్లు కడుక్కునేందుకు సగిలేరులో దిగగా ప్రమాదం చోటు చేసుకుంది. అంత్యక్రియలు నిర్వహించి కాళ్లు కడుక్కోవడానికి వెళ్లిన ప్రభాకర్ కాలు జారి నదిలో పడిపోయాడు. పోలీసుల కథనం మేరకు మండలం లోని ముత్తుకూరు గ్రామానికి ప్రభాకర్ అదే గ్రామానికి చెందిన మహిళ చనిపోవడంతో అంతిమయాత్ర పూర్తయిన తర్వాత ప్రభాకర్ స్నానానికని సగిలేరు నదిలో దిగువభాగంలో బండరాళ్లపై నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలి జారి నీటిలో పడిపోయాడు. సగిలేరులో నీటి ప్రవాహానికి నీరు రావడంతో ఆ ప్రవాహంలో కొట్టకుపోయాడు. దీంతో సాయంత్రం కుటుంబ సభ్యులు సగిలేరు నది వద్ద గల్లంతైన ప్రభాకర్ కోసం 2 బోట్లు, మత్స్యకారుల, ఫైర్ సిబ్బంది సహాయంతో బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య ఆదేశాల మేరకు అట్లూరు ఎస్సై రామకృష్ణ వెతుకుతున్నారు. సాయంత్రానికి చీకటి పడటంతో మరుసటి రోజు సోమవారం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడు ప్రభాకర్ కి ఐదు మంది కుమార్తెలు సంతానం కలరని అందులో ఇద్దరికి మహిళలకు వివాహం కాగా ముగ్గురికి వివాహం కానట్లు కుటుంబ సభ్యులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.